# యెహోషువ 16వ అధ్యాయము

## మనష్షే ఎఫ్రాయిములు స్వాస్థ్యము

1 యోసేపు పుత్రులకు చీటివలన వచ్చిన తంతును యెరికో యెదుట యొర్దాను దరినుండెను, లీ2 తూర్పుననున్న ఆ యెరికో
యేటివెంబడిగా యెరికోనుండి బేతేలు మన్యదేశమువరకు అరణ్యము వ్యాపించును. 3అది బేతేలు నుండి లూజు వరకు పోయి అతారోత
౹అర్కీయుల సరిహద్దు వరకు సాగి క్రింది బేత్‌హోరేను వరకును గెజెరు వరకును పడమటివైపుగా యప్లేతీయుల సరిహద్దువరకు
వ్యాపించెను. దాని సరిహద్దు సముద్రము వరకు సాగెను. 4 అక్కడ యోసేపు పుత్రులైన మనష్షే ఎఫ్రాయిములు స్వాస్థ్యమును పొందిరి.
5 ఎఫ్రాయిమీయుల సరిహద్దు, అనగా వారి వంశముల చొప్పున వారికి ఏర్పడిన సరిహద్దు అతారోతు అద్దారు నుండి మీది బేత్
హోరోనువరకు తూర్పుగా వ్యాపించెను. 6 వారి సరిహద్దు మిక్మెతాతునొద్దనున్న సముద్రము వరకు పశ్చిమోత్తరముగా వ్యాపించి ఆ
సరిహద్దు తానాత్షీలోను వరకు తూర్పువైపుగా చుట్టు తిరిగి యానోహావరకు తూర్పున దాని దాటి 7యానోహానుండి అతారోతు వరకును
నారాతా వరకు నుండి యెరికోకు తగిలి యొర్దాను నొద్ద తుదముట్టెను. 8 తప్పూయ మొదలుకొని ఆ సరిహద్దు కానా యేటివరకు
పశ్చిమముగా వ్యాపించును. అది వారి వంశముల చొప్పున ఎఫ్రాయమీయుల గోత్ర స్వాస్థ్యము. 9 ఎఫ్రాయిమీయులకు అచ్చటచ్చట
ఇయ్యబడిన పట్టణములు పోగా ఆ పట్టణములన్నియు వాటి గ్రామములును మనష్షీయుల స్వాస్థ్యములో నుండెను. 10 అయితే గెజెరులో
నివసించిన కనానీయుల దేశమును వారు స్వాధీనపరచుకొనలేదు. నేటివరకు ఆ కనానీయులు ఎఫ్రాయమీయుల మధ్య నివసించుచు
పన్నుకట్టు దాసులైయున్నారు.

**Joshua 16 :** ***The sons of Joseph*** 16:1 And the lot of the children of Joseph fell from Jordan by Jericho, unto the water of Jericho on the east, to the wilderness that goeth up from Jericho throughout mount Bethel, 16:2 And goeth out from Bethel to Luz, and passeth along unto the borders of Archi to Ataroth, 16:3 And goeth down westward to the coast of Japhleti, unto the coast of Beth-horon the nether, and to Gezer: and the goings out thereof are at the sea. 16:4 So the children of Joseph, Manasseh and Ephraim, took their inheritance. 16:5 And the border of the children of Ephraim according to their families was *thus:* even the border of their inheritance on the east side was Ataroth-addar, unto Beth-horon the upper; 16:6 And the border went out toward the sea to Michmethah on the north side; and the border went about eastward unto Taanath-shiloh, and passed by it on the east to Janohah; 16:7 And it went down from Janohah to Ataroth, and to Naarath, and came to Jericho, and went out at Jordan. 16:8 The border went out from Tappuah westward unto the river Kanah; and the goings out thereof were at the sea. This *is* the inheritance of the tribe of the children of Ephraim by their families. 16:9 And the separate cities for the children of Ephraim *were* among the inheritance of the children of Manasseh, all the cities with their villages. 16:10 And they drave not out the Canaanites that dwelt in Gezer: but the Canaanites dwell among the Ephraimites unto this day, and serve under tribute